


# పాలు

**యేసయ్య ప్రేమ గల నామములో మీకు శుభములు కలుగును గాక!**

**మూల వాక్యము:-**

యోహాను 13:8 పేతురు నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. **అందుకు యేసు నేను నిన్ను కడుగనియెడల నాతో నీకు పాలు లేదనెను.**

ఏదైనా ఒక పనిలో అది మంచిదైనా, చెడుదైనా అందులో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని భాగస్వాములు కావడాన్ని పాలు పొందడం అని అంటాము. మనం గమనించినట్లయితే ఈ లోకంలో చాలా మంది అనేక మంచి విషయాలలో పాలిభాగస్తులుగా వుండునట్లు చూడగలము.

- Ex : సమాజ సేవలో అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు నడపడంలోను, రక్తదానం, నేత్రదానం, అవయవదానం చేయడంలోనూ పాలు పొందుచున్నారు.

చిన్న,చిన్న వ్యక్తుల భాగస్వామ్యంతో పెద్ద,పెద్ద సంస్థలు నడవడం నేడు చూస్తున్నాము.

- Ex: FEBA RADIO.

అంతే కాకుండా నేడు చాలా మంది చెడు కార్యక్రమాల్లో భాగస్వాములుగా వుండటం చూస్తున్నాం.

- Ex: పేకాట క్లబ్బులు, వ్యభిచార గృహాలు, మద్యం మాఫియా, అవినీతి కుంభకోణాలు, హత్యలు, మానభంగాలు......

**అయితే యేసయ్య రక్తముచే కొనబడిన మనము ఎందులో పాలు పొందుచున్నామో జాగ్రత్తగా పరిశీలించుకోవాలి.**

యేసయ్య తాను ఈ లోకములో నుండి తండ్రి యొద్దకు వెళ్ళవలసిన గడియ వచ్చెనని ముందే ఎరిగినవాడై తన శిష్యుల పాదములు కడగడం ప్రారంభించాడు. అయితే పేతురు వంతు వచ్చినప్పుడు తన పాదములు యేసయ్య కడుగుటకు అంగీకరించడు. ఆ సందర్భములో యేసయ్య పేతురుతో మాట్లాడుతూ నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదని చెబుతున్నాడు. యేసయ్య మనల్ని కడిగితే మనము ఆయనలో, ఆయన మనలో ఐక్యము అవుతాం. మరియు యేసయ్యకు కలిగిన ప్రతిదానిలో మనకు పాలిభాగాస్వామ్యము లభిస్తుంది.




**మనము ఎందులో పాలు పొందవలెనని యేసయ్య కోరుకుంటున్నాడో వాక్యములో గమనిద్దాం :-**

* **యజమానుని సంతోషంలో పాలుపొందాలి:**

**మత్తయి 25:21** అతని యజమానుడు భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను.

**ఇది తీర్పు దినాన తనయందు విశ్వాసముంచి, ఆయన పని నమ్మకముగా చేసిన వారితో యేసయ్య చెప్పబోయే ఆశీర్వచనము. ఆయన సంతోషములో పాలు పొందాలన్నది యేసయ్య కోరిక.**

* **అధికారంలో పాలుపొందాలి:**

**1 కొరింథీ 9:12** ఇతరులకు మీ పైని యీ అధికారములో పాలు కలిగినయెడల మాకు ఎక్కువ కలదు గదా? అయితే మేము ఈ అధికారమును వినియోగించుకొనలేదు; క్రీస్తు సువార్తకు ఏ అభ్యంతరమైనను కలుగజేయకుండుటకై అన్నిటిని సహించుచున్నాము.

**పౌలుకు కొరింథీ సంఘముపైన ఎక్కువ అధికారము కలదని చెబుతున్నాడు. అలాగే ప్రతి విశ్వాసికి పరలోకసంబంధమైన అధికారములో పాలు వుందని వాక్యము తెలియజేస్తుంది. ఇది రెండు రకాలు.**

1. **పరలోకపు అధికారము ఈ లోకములో ఉపయోగించడము :**
   - **Luke(లూకా సువార్త) 10:19** - ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను; ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు.
2. **పరలోకపు అధికారము పరలోకములో దేవదూతలకు తీర్పుతీర్చుటకై ఉపయోగించడము :**
   - **1 Corinthians(మొదటి కొరింథీయులకు) 6:3** - మనము దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా? ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి మరిముఖ్యముగా తీర్పు తీర్చవచ్చును గదా?
   - **Revelation(ప్రకటన గ్రంథము) 2:26** - నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు జయించుచు అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికిజనులమీద అధికారము ఇచ్చెదను.
   - **Daniel(దానియేలు) 7:18** - అయితే మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు; వారు యుగయుగములు యుగయుగాంత ములవరకు రాజ్యమేలుదురు.

* **పరలోకరాజ్యములో మనోహర స్థలములలో పాలుపొందాలి :**

**Psalms(కీర్తనల గ్రంథము) 16:6 -** మనోహర స్థలములలో నాకు పాలు ప్రాప్తించెను శ్రేష్ఠమైన స్వాస్థ్యము నాకు కలిగెను.

**ఒక రాజకీయ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి అధికారాన్ని సొంతం చేసుకుంటుంది. ఆ విజయానందంలో పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాలుపంచుకుంటారు. అయితే ఆ పార్టీ విజయము సాధించడం వెనుక చాలా ప్రణాళిక, ప్రయత్నము ప్రయాస వుంటుంది. మొదట పార్టీ అధ్యక్షుని పిలుపుకి అందరు లోబడాలి.**

**వారిచ్చే సూచనల ప్రకారము కష్టపడి పని చేయాలి. రాత్రింబగళ్ళు శ్రమపడాలి. ఈ ప్రక్రియ అంతా ముగిసి ఎన్నికలలో విజయం సాధించినప్పుడు ఆనందిస్తారు. వారు అధికారం చేపడతారు. కష్టపడిన వారికి సముచిత స్థానములో అధికారం లభిస్తుంది.**

**అలాగే మనం కుడా యజమానుని సంతోషంలో , పరలోకపు అధికారములో పాలు పొంది, పరలోకరాజ్యములో మనోహర స్థలములలో పాలుపొందాలంటే ఏమి చెయ్యాలో వాక్యములో గమనిద్దాము.**

- **పరలోక సంబంధమైన పిలుపులో పాలు పొందాలి:**

**హెబ్రీ 3:1** ఇందువలన, పరలోకసంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధానయాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి.

- **పాటుపడిన(కష్టపడిన) వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు:**

**2 తిమోతి 2:6** పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు.

**ఆయన రాజ్యవ్యాప్తి కొరకు పాటుపడే(కష్టపడే) వారిగా వుండాలి. అప్పుడే ఫలములలో మొదట పాలు పుచ్చుకుంటాం.**

- **ఒలీవచెట్టుయొక్క సారవంతమైన వేరులో పాలు పొందాలి:**

**రోమా 11:17** అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవ కొమ్మవైయున్న నీవు వాటిమధ్యన అంటుకట్టబడి, ఒలీవచెట్టుయొక్క సారవంతమైన వేరులో వాటితో కలిసి పాలు పొందినయెడల, ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము.

**సారవంతమైన వేరు గల ఒలీవచెట్టు అయిన యేసయ్యకు అంటుకట్టబడాలి. అప్పుడు మనకు ఎదురయ్యే ప్రతి పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోగలము.**




**ఆయన శ్రమలలో పాలు పొందాలి:**

**ఫిలిప్పీ 3:10-11** ఏ విధముచేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయములో సమానానుభవము గలవాడనై ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.

**Colossians(కొలొస్సయులకు) 1:24 -** ఇప్పుడు మీకొరకు నేను అనుభవించుచున్న శ్రమల యందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడినపాట్లలో కొదువైన వాటియందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను.

**యేసయ్య మరణం లో పాలు పొందాలి:**

**రోమా 6:4** కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి.

**క్రీస్తు శరీర రక్తములలో పాలు పొందాలి:**

**1 కొరింథీ 10:16** మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా?

**ఆయన ఆత్మలో పాలు పొందాలి:**

**1 యోహాను 4:13** దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు ఆయన మన యందున్నాడనియు తెలిసికొనుచున్నాము; ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు.

**పరిచర్యలోను,అపోస్తలత్వములోను పాలు పొందాలి :**

**Acts(అపొస్తలుల కార్యములు) 1:24,25** - ఇట్లని ప్రార్థనచేసిరి అందరి హృదయములను ఎరిగియున్న ప్రభువా,

తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన యీ పరిచర్యలోను అపొస్తలత్వములోను పాలుపొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనినవానిని కనబరచుమనిరి.




**మొదటి పునరుత్థానములో పాలు పొందాలి :**

**Revelation(ప్రకటన గ్రంథము) 20:6 -** ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

**ఈ లోకమందు పైన చెప్పిన అంశాలలో పాలుపొంది మనోహర స్థలమైన పరలోక రాజ్యానికి వెళ్లి అక్కడ మన యజమానుడైన యేసయ్య సంతోషంలో, అధికారంలో పాలు పొందుదాం.**

**అలాంటి అనుభవాలు మనము కోరుకొనక పోతే, మనము ఎందులో పాలు పొందవలసి వస్తుందో, వాక్యము ఏమి హెచ్చరిస్తుందో తెలుసుకుందాం :**

* **అపనమ్మకస్థులతో వానికి పాలు నియమించును :-**

  **లూకా 12:46** వాడు కనిపెట్టని దినములోను ఎరుగని గడియలోను ఆ దాసుని యజమానుడు వచ్చి వాని నరికించి, అపనమ్మకస్థులతో వానికి పాలు నియమించును.

* **వేషధారులతో కూడ వానికి పాలు నియమించును :-**

  **మత్తయి 24:50** ఆ దాసుడు కనిపెట్టని దినములోను వాడనుకొనని గడియలోను వాని యజమానుడు వచ్చి వానిని నరికించి వేషధారులతో కూడ వానికి పాలు నియమించును

* **చీకటిలోనికి త్రోసివేయును:-**

  **మత్తయి 25:30** మరియు పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండుననెను.

# హెచ్చరిక :-

**Ecclesiastes(ప్రసంగి) 8:3 -** రాజుల సముఖమునుండి అనాలోచనగా వెళ్లకుము; వారు తాము కోరినదెల్ల నెరవేర్చుదురు గనుక దుష్కార్యములో పాలుపుచ్చుకొనకుము.

**ప్రభువైన క్రీస్తు మనలను కడిగినప్పుడే ఇష్టపడి కడుగబడుదాం. ఆయనలో పాలు పంపులు పొందుదాం. ఆయన నేర్పిన క్రమాన్ని ఇతరుల పట్ల నెరవేర్చుదాం. దైవాశీస్సులు.**